# సుంకము వసూలు చేసే లేవీ యేసును కలుసుకోవడానికి పాపులందరిని సమావేశపర్చాడు

పిల్లలకు బోధించేవారు S5a పాఠం చదివి అధ్యయనం చేయాలి.

**1. మీ హృదయాన్ని మరియు మనసును దేవుని వాక్యంతో సిద్ధపర్చుకొండి.**

**ప్రార్థన :** ప్రభువైన యేసూ! నిన్ను వెంబడించే వారుగా నీ శిష్యులుగా ఉండడానికి నీవు అన్ని ప్రదేశాలలో వ్యక్తులను మరియు కుటుంబాలను తయారు చేస్తావు. అటువంటి వ్యక్తులను వారి సహవాసాలలో కలుసుకోవడానికి మాకు సహాయం చేయి.



యేసు పాపులను వారి గృహాలలో ఎలా కలుసుకున్నాడో **మార్కు 2:14–17** లో చూడండి.

- సుంకం (టాక్స్ లేదా పన్ను) వసూలు చేసే వారిని గూర్చి యేసు అభిప్రాయమేమిటి? *(14వ వచనం)*
- తన ఇంట్లో భోజనానికి యేసును ఎవరు ఆహ్వానించారు? *(15వ వచనం)*
- లేవీ ఇంకెవరిని తన ఇంటికి ఆహ్వానించాడు? *(15వ వచనం)*
- యేసు మరియు పాపులు ఒక్కచోట కలుసుకొని ఏం చేశారు? *(16వ వచనం)*
- పశ్చాత్తాపపడమని యేసు ఎటువంటి వారికి చెప్పాడు? *(17వ వచనం)*

దేవున్ని వెదికే వారిని వారి గృహాలలోనే పేతురు ఎలా కలుసుకున్నాడో **అపో.కా. 10:24–33** లో చూడండి.

- కొర్నేలీ ఎవరెవరిని తన ఇంటికి ఆహ్వానించాడు? *(24వ వచనము)*
- క్రీస్తును విశ్వసించని అన్యజనులను గూర్చి పేతురుకు ఏర్పడిన క్రొత్త అభిప్రాయమేమిటి? *(28వ వచనము)*
- పేతురును తన ఇంటికి రమ్మని కొర్నేలీ ఎందుకు ఆహ్వానించాడు? *(30–32 వచనాలు)*
- తన బంధువులకు, స్నేహితులకు మరియు తనకు తన కుటుంబానికి పేతురు ఏమి చెప్పాలని కొర్నేలీ కోరాడు? *(33వ వ)*

పౌలు వద్దకు వచ్చిన వివిధ వ్యక్తులను అతడెలా ఆహ్వానించి వారికి తన ఇంట్లో ఎలా బోధించాడో **అపో.కా. 28:30–31**లో చూడండి.

- పౌలు రోమాలోని తన అద్దె ఇంట్లో ఎన్ని రోజులు నివసించాడు?
- తన వద్దకు వచ్చిన వారితో అతడు దేనిని గూర్చి మాట్లాడాడు?

అవిశ్వాసులు తమ సహవాసాన్ని దర్శించినపుడు విశ్వాసులు ఎలా ప్రవర్తించాలో **1 కొరింథి. 14:24–26**లో చూడండి.

- ఒక సహవాసంలో ఇతరులతో మాట్లాడి తమ అభిప్రాయాలను పంచుకోవడానికి ఎంత మందిని అనుమతించవచ్చు?
- విశ్వాసులు ఎటువంటి మాటలు మాట్లాడాలి?

గమనిక: సహవాసంలో ప్రవచించడమనేది విశ్వాసులందరు చేయగలరు కాని ఇతరులను బలపర్చడానికి ఆదరణ కలిగించే మాటలు, ప్రోత్సాహాన్నిచ్చే మాటలు మాట్లాడడం ఎంతో అవసరం (1 కొరింథి. 14:3)

- విశ్వాసులు మాట్లాడుతున్నప్పుడు విన్న అవిశ్వాసుల హృదయాల్లో దేవుడు ఏం చేస్తాడు?

చిన్న సహవాసాలలో విశ్వాసులు ప్రధానంగా రెండు పనులను చాలా సులభంగా చేయగలుగుతారు.

1. **క్రొత్త విశ్వాసులైతే** జక్కయ్య, మత్తయి మరియు కొర్నేలీ వలే అవిశ్వాసులైన తమ బంధువులు, స్నేహితులు యేసును గూర్చి తెలుసుకోగలుగునట్లు వారిని తమ సహవాసానికి సులభంగా తీసుకొని రాగలుగుతారు. లూకా 19:1–10, మత్తయి 9:9–13, అపొ.కా. 10:22–24.


2. **పరిణితి చెందినవిశ్వాసులైతే** ఒకరి మాటలను ఒకరువిని ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొనగలిగిన చిన్న సహవాసాలలో "ఒకరి–కొకరు" ఆజ్ఞలను పాటిస్తూ శరీరంలోని అవయవాలవలె ఒకరికొకరు ప్రేమతో పరిచర్య చేయగలుగుతారు. క్రొత్త విశ్వాసులు కొంత సిగ్గుపడవచ్చు బిడియంగా ఉండవచ్చు. వారు తమంతట తాము ముందుకువచ్చేంత వరకు వారిని మాట్లాడమని బలవంతపెట్టవద్దు. అయితే చిన్న సహవాసాలుగా, గృహాలలో కూడుకొన్నంత మాత్రాన ఆ సహవాసం ఈ రెండు పనులూ చేస్తుందన్న నిశ్చయత ఏమీ లేదు. కొన్ని సార్లు ఒక సంప్రదాయబద్దమైన పెద్ద సంఘంలో కేవలం "వినడానికి మాత్రమే" అలవాటుపడినవారు లేదా కేవలం తరగతి గదిలో బోధించినట్టుగా చేసే ప్రసంగాలు మాత్రమే వినడానికి అలవాటుపడినవారు, వ్యక్తుల మధ్య పరస్పర పరిచర్యను నిర్లక్ష్యం చేసి ఆ తప్పులను తమతో పాటు చిన్న సహవాసాలలోకి కూడా తెస్తారు.


**2. వచ్చే వారం కొరకు కార్యక్రమాలను మీ తోటి పనివారితో కలిసిరూపొందించుకొండి.**

- ఒక వేళ అవిశ్వాసులు యేసును గూర్చి తెలుసుకోవాలన్న ఆసక్తి కనపరిస్తే వారి బంధువులు, మిత్రులు మొదలైన వారిని ఇంటికి ఆహ్వానించి యేసును గూర్చి వినేలా ఏర్పాట్లు చేయమనండి.
- ఒక వేళ మీ సహవాసంలో క్రొత్తగా విశ్వాసంలోకి వచ్చిన వారుంటే వారిని దర్శించి, తమ ఇంటికి యేసు నెరుగని మిత్రులను, బంధువులను ఆహ్వానించమని చెప్పి, వారందరికీ యేసును గూర్చి వివరించండి.
- సర్వశక్తిమంతుడు, మహోన్నతుడు అయిన ఏకైక పరిశుద్ధ దేవుడు అన్ని ఆత్మలకన్నా శక్తిమంతుడనీ ఆయనే మన ప్రార్థన వింటాడని వారు అర్థం చేసుకోగలుగునట్లు ఈ చిన్న సహవాసాలను పాతనిబంధనలోని ఒక కథను వివరించండి. ఉదా: మహా జలప్రళయం (ఆది.కా. 6:5–22) సొదొమ, గొమొర్రాల నాశనం (ఆది.కా. 18:20–19:29) బయలు యొక్క యాజకులు (1 రాజులు18).
- యేసు యొక్క ప్రేమను మరియు క్షమాగుణాన్ని వివరించగల మరొక కథను కూడ చెప్పండి. అంటే ఈ పాఠం మొదటి భాగంలో మీరు చదివిన కథల వంటివన్న మాట.
- సహవాసానికి వచ్చిన వారందరిని ఆ విధంగానే వస్తూ ఉండమని చెప్పండి.
- అందరూ కూడుకున్న ఇంటి యజమానితో మాట్లాడి అందరినీ తిరిగి ఆహ్వానించమని చెప్పండి. అందరినీ వలయాకారంలో ఒకరినొకరు చూస్తూ మాట్లాడుకొనే విధంగా కూర్చోబెట్టండి. లేదా మీ సంస్కృతి సంప్రదాయాలలో ఎలా కూర్చోవడం ఆమోదయోగ్యమో అలాగే కూర్చోబెట్టండి.
- గృహ సహవాసాలలో సువార్తనందించే సమావేశాలను ఏర్పాటు చేయడానికి సహాయపడే క్రింది సలహాలను పాటించండి.

చిన్న సహవాసాలలో అందరూ ఒకరితో ఒకరు సులభంగా మాట్లాడుకొనే విధంగా కూర్చొండి.

కుర్చీలను ఎలావేస్తే మంచిది? వరుసగా వేసి ఒకరి వెనుక ఒకరు కూర్చుంటే మంచిదా? ఒకరి ముఖాలను ఒకరు ముఖాముఖిగా చూస్తూ కూర్చోవడం మంచిదా? (కుర్చీల ఎదురెదురుగా ఉంటే అందరూ ఇతరులు మాట్లాడేదాన్ని సరిగ్గా వినగలుగుతారు చక్కగా మాట్లాడుకోగలుగుతారు)





**3. రాబోయే ఆరాధన సమయం కొరకు మీ జతపని వారితో కలిసి కార్యక్రమాన్ని తయారుచేయండి.**

మీ సహవాసం యొక్క ప్రస్తుతావసరాలకు సరిపోయే కార్యక్రమాలను ఎన్నుకొండి.

పిల్లలు తాము తయారుచేసుకొన్న నాటికను ప్రదర్శించాలి అలాగే వారు ప్రశ్నలు కూడ అడగవచ్చు.

పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన కథలను చెప్పండి లేదా చదవండి, అక్కడివ్వబడిన ప్రశ్నలు కూడా అడగండి.

ఫిలిప్పీ పట్టణంలోని జైలు అధికారి యొక్క కుటుంబ కూడికను గూర్చి మీరు చదవవచ్చు లేదా వాఖ్యానించవచ్చు (అ॥కా॥16:22–34)

గృహాలలో జరిపించాలనుకున్న సువార్త కూటాలన్నింటిని గూర్చి ఆరాధన సమయంలో ప్రార్థించండి.

గృహాలలో జరిగిన సువార్త కూటాలను సమీక్షించండి.

మరియు ఆ కూటాల నివేదికలను మరియు సాక్ష్యాలను చెప్పమని కోరండి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి అ॥కా॥ 2:43 చదివి ఆది క్రైస్తవ సంఘాలు ప్రభురాత్రి భోజనాన్ని గృహాలలోనే ఆచరించాయని వివరించండి.

ఇద్దరు లేదా ముగ్గురు ఒక గుంపుగా కూడి ప్రార్థించండి. ప్రణాళికలు తయారుచేసుకొండి.ఒకరినొకరు ప్రోత్సహించుకొండి.

అందరూ కలిసి 1 కొరింథి.14:24–25 కంఠస్థం చేయండి.



Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net